

# వెలుగు నీడల మధ్య మనిషి

యామినీ సరస్వతి

మబ్బు చాటు వెన్నెల్లా మేఘంచాటున సూర్యుడు చల్లగా వున్నాడు. ఎవరైనా భ్రమ పడే వారుంటే తనూ చల్లని కిరణాల్ని వెద జల్లే వాడినే అనిపించాలని చూస్తున్నాడు. కానీ మోసగాడి స్నేహంలా అది క్షణంలో మారిపోయింది. మబ్బు విడిచిన సూర్యుడుతన తీక్షణ కిరణాల్ని చెడామడా విసర్తున్నాడు.

కాళ్ళకి చెప్పులైనా లేని. తలకి గొడుగైనా లేని జగన్నాధం ఆ మండుటెండలో నడుస్తు వెళుతున్నాడు. అతనికి ఉదయం నించీ మన స్సంతా చికాకుగా వుంది. ఇంట్లో ఆపూటకి తప్ప బియ్యం లేవని భార్య చెప్పింది. 'నీ దయ. ఎలాగో యీ పూటకయినా వున్నా యన్నావు. ఎన్నిసార్లు చెప్పాను. రెండుమూడు రోజులు ముందుగ చెప్పమని.ఎప్పుడూయింతే. ఆ పూటకి కాఫీ బదుం లేదంటావు. ఆ సమ యానికి. కట్టెలు. బొగ్గులు లేవంటావ్.దీపాలు వెలిగించే వేళ కిరోసిన్ లేదంటావు. ఎన్నేళ్ళు సంసారం చేస్తేనేం ? చెప్పిన మాట గుర్తుండి చావనపుడు" భార్యపై ఎగిరి వచ్చిన జగన్నా దానికి వీధి గడప దాటబోతున్న సమయంలో హోం వర్క్ చేసుకుంటున్న చెల్లెలుచెప్పింది ఆ రోజు సాయంకాలం లోగా ఫైన్‌తో పరీక్ష ఫీజు కట్టకపోతే వీల్లేదని"

తన అసమర్ధతని కసిదీరా తిట్టుకునిబజార్న పడ్డాడు జగన్నాధం.

కాళ్ళు కాలిపోతున్నయ్! తలమాడుతోంది. గొంతుపిడచ కట్టుకుని పోతోంది. మధ్యా హ్నం ఆఫీసుకి సెలవుపెట్టి అప్పుల వేటకై బయల్దేరాడతను,

వీధి మలుపు తిరుగుతుండగా కనిపించింది. రవీంద్రాకూల్ డ్రింక్ షాపు. తడి ఆరిన జిహ్వ ఒక్కసారిగా తపించింది. కానీజేబులో కనీసం పావలా కాసయినా లేదు...నిట్టూర్చి షాపు దాటాడు జగన్నాధం.

ఆ మలుపు తిరిగాక మూడో యిల్లే కామే శం వుంటోంది. తప్పకుండా యీ వేళప్పుడు వాడింట్లోనే వుంటాడు. వాడికేం మహారాజు ! విలాసంగా జీవితం గడపటానికి తగినంత వుంది వాడికి. పైగా అదృష్టదేవత వరించి అత్తగారి ఆస్తీ కలిసింది. ఈవేళప్పుడు తన యితే యిలా ఎండనపడి తిరుగుతున్నాడుకానీ వాడు హాయిగా ఫోంబెడ్ పై పడుకుని ఫాన్ గాలితో సేదతీరుతు వుంటాడు. ప్చ ! అదృష్ట వంతుడు—

గేటుదాటి వెళ్ళి కాలింగ్ బటన్ నొక్కాడు జగన్నాధం.

అరనిమిషం తర్వాత తలుపు తెరిచాడు ఎవరో ముసలాయన.

"ఎవరు కావాలి ?"

"కామేశం"

"ఇప్పుడే నిద్దర్లేచి కాఫీ తాగుతున్నారు. రండి"

తలుపు తెరచి తప్పుకుంటూ ఆహ్వానించా డాయన.

ఒక్కసారిగ చల్లని సముద్రంలో ప్రవే శించి నట్లయింది జగన్నాధానికి. అగ్ని గుం డంలోంచి ఏర్ కండీషన్డ్ లోకంలోకాపురం పెట్టినట్లయిందతనికి.

సోఫాలో చేరబడ్డాక వుస్సురని నిట్టూర్చా డతను. జేబులోంచి మాసిన కర్చీఫ్ తీసుకుని ముఖం తుడుచుకున్నాడు. కొద్దిగా సేదదీరినట్ల యింది.

కాఫీ కప్పు తీసుకుని వచ్చిన నౌకరువెంటే వచ్చాడు కామేశం.

"ఏరా జగన్నాధం ? ఇలా ఎండన పడి వచ్చావేం ?"

ఖరీదైన శంఖులుంగీ చుట్టుకుని పైని జపాన్ సిల్క్ జుబ్బాలో హీరోలావెలిగి పోతున్న కామేశాన్ని చూశాక వ్యక్తులు భోగ భాగ్యాలకి కర్త భగవంతుడే కాని మానవుడు కాదేమో ననిపించింది జగన్నాధానికి.

"కొంచెం అవసరం వచ్చింది"

గలగలా నవ్వాడు కామేశం.

"నీకు అవసరం లేందెప్పుడోయ్? రెండో తారీఖు వుదయం నించీ అవసరాలేకదా ! పాపం నీలాటి వాళ్ళకోసం ప్రభుత్వం నెలకి రెండుసార్లయినా జీతం యివ్వరు"

"అరే కామేశం ! నీవు అదృష్టవంతుడివి. కాదన్ను. కానీ నా లాంటి వాళ్ళని ఎగతాళి చెయ్యొద్దు"

"అరరే ! వుడుక్కుంటున్నావా? లేదోయ్! సీరియస్‌గా తీసుకోవద్దు, నే ననేదేమంటే మీ లాంటి మధ్యతరగతి వాళ్ళకి ఎప్పుడూ అవస రాలే ! జీవితంలో హైరానా వుండని దెప్పుడా అని అంటున్నా. ఇంతకీ నీ అవసరం ఖరీ దెంత?"

సిగ్గుపడ్డాడు జగన్నాథం—

అంతలో అతనికి కోపం వచ్చింది-

"ఇదుగో కామేశం! ఇదే చివరిసారినిన్న డగటం నాకూ అదృష్టం కలిసి వచ్చి ఏ లాటరీనో తగిలితే నేనూ లక్షాధికారి నవుతాను. నీ లాగా సోమరిగా అనుభవించకున్నా నలుగుర్ని సుఖపెట్టి నేనూ సుఖపడతాను. నాకూ ఆ మార్గాలు తెలుసు."

పకపక నవ్వాడు కామేశం

"నో! నో జగన్నాథం-అలా యిర్రిటేట్ కావద్దు నేనన్నదాంట్లో తప్పేం వుంది. ఇలా ఎన్నిసార్లు అవసరం అవసరం అంటూ నీవు తీసికెళ్ళలేదు. తిరిగి ఒక్కసారికాకుంటేఒక్కసారయినా యిచ్చావా? లేదు—నేనూ దానికి బాధపడలేదు. మనిద్దరిమధ్యావున్న స్నేహం వల్ల నేనెప్పుడూ నిన్ను తిరిగి యివ్వమనలేదు కానీ యిలా ఎన్నాళ్ళు? ఎన్నేళ్ళు? అనేదే నా బాధ"

"థాంక్స్! ఇంతవరకూ నువ్విచ్చింది అక్షరాలా ఆరువందల అరవై కావాలంటే ప్రామిసరీ నోటురాయించుకో-వడ్డీతో సహా యిచ్చేస్తా. అంతేకానీ నా అసమర్థతని ఆధారం చేసుకుని ఎగతాళి చెయ్యొద్దు—"

ఒక్కక్షణం కనుబొమలు ముడిపడ్డాయ్—కానీ అంతలో మళ్ళీ విడిపోయాయ్ "సారీ! అంత సీరియస్ కావద్దు-ఇంతకీ యిప్పుడెంత కావాలో తీసికెళ్ళు తీర్చటం తర్వాత ఆలోచిద్దాం" సౌమ్యంగా అన్నాడు కామేశం—

"నోథాంక్స్! నా కక్కర్లేదు బస్టాండులో బస్తాలు మోసిఅయినా యీ రోజుతిండికి సంపాదించుకో గలను. నీ డబ్బక్కర్లేదు" తీవ్రంగా అనేసి చరాచరా వెళ్ళిపోయాడు జగన్నాథం కామేశం పిలుస్తున్నా వినిపించుకోకుండా-

"వీడికి అభిమానం ఎక్కువ! ఆవేశం ఎక్కువ. స్నేహంగా అంటున్నానో కోపంతో అంటున్నానో వ్యంగ్యంగా అంటున్నానో కూడా తెలీదు. వీడికి. పోనీ అవసరం విలువ తెలిసి రానీ వీడికి అనుకుని వూరకే వుండిపోవచ్చు. కానీ పాపం ఆ భార్యాపిల్లలు తలచుకుంటేనే అయ్యో అనిపిస్తుంది"

"అవునయ్యగారూ!" అన్నాడు నౌకరు.

"ఇదిగో ఈ పాతిక తీసికెళ్ళి వాళ్ళింట్లో యిచ్చిరా"

"అలాగే" నని డబ్బు తీసుకుని వెళ్ళిపోయాడు నౌకరు.

* * *

"ఏం జగన్నాథం! పేకాటలో బొత్తిగా గెలవని వాడిలా వున్నావ్? ఏమిటి సంగతి?

జవాబివ్వలేదు జగన్నాథం

"మన బ్రతుకు లెప్పుడూ యింతే! జీతాలు చాలవు. పై సంపాదనరాదు. కుటుంబాలు పెద్దవి. మన సమస్యలన్నీ చావుతోనే తీరతాయేమో!"

అదికాదు బాలూ! ఆ కామేశానికెంత గీర! ఆఫ్టరాల్ ఆరొందల అరవై సార్లుబదులిచ్చాడు దానికే ఎంత టెక్కు? మధ్యతరగతిట! నెలకి రెండు సార్లు జీతాలట! ఎకనమిక్సట! లోటు బడ్జెట్ట! ఏం వాగాడు? ఏం వాగాడు! బదులడుగుతానేమో నని ముందుగనే లెక్చర్ ప్రారంభించాడు. నాకు మనసంతా చచ్చిపోయింది. ఓ పాతిక అడగాలని వెళ్ళిన వాడి నల్లా ఛీఛీ అనుకుని వచ్చేశాను. వసూ నాకూ లాటరీనో-ఆస్తి కలిస్తేనో నీలాగా ఉండను—పదిమంది బ్రతికే వుపాయం చూస్తాను అని వచ్చాను"

బాలు మనస్సులో ఏదో మెరిసినట్లైంది.

"జగన్నాథం నాదో సలహా వింటావా?"

"ఆఁ చెప్పు-వినదగు నెవ్వరు చెప్పిన"

"ఆల్‌రైట్ విను. ఏదో లాటరీ వస్తే అన్నావుకదూ-రెండురోజులాగు నీకు పంజాబ్ స్టేట్ లాటరీలో ఫస్ట్‌ప్రైజ్ వస్తుంది"

"డోంట్ బి సిల్లీ అసలు నేను టికెట్ కొన్లేదు. రూపాయుంటే పాలూ—పెరుగన్నా గడుస్తుంది రెన్నాళ్ళు"

"అదికాదోయ్ నీవు కొన్నావు. ఖచ్చితంగా లాటరీలో ఫస్ట్‌ప్రైజ్ వచ్చిందని చెప్పేద్దాం"

"అంటే—"

"అంటే లేదు గింటేలేదు. వింటేనేతమాషా నీకు ఫస్ట్‌ప్రైజ్ తగిలింది. లాటరీలో లక్కీఛాన్స్—నీవు లక్షాధికారివి. ఎవరు బదులడిగినా యిచ్చేస్తారు. గబగబా అక్కడక్కడ చేబదుళ్ళు దండేయ్. ఓపాతిక వేలులాగాక అప్పుడు చెప్పు అదేదో డూప్లికేట్ అని-ఎవరి అప్పుకి వాళ్ళకి పత్రం వ్రాయి—ఏదో భగవంతుని అనుగ్రహం వలన పత్రం పుష్పం అనుకుని నీ పత్రాన్ని పూజ చేస్తారు. చివరికి తోయం వదలుతారు. లేదూ లక్కీ తిరిగి తంతే అప్పు తీర్చేయ్"

"ఛ! ఛ!"

"ఛ లేదు ఛీ లేదు. ఈ లక్షాధికార్లూ ధనస్వాములూ ఎలా లాగారంటావ్ ఇదంతా? ఇంతే! ఎవడినెత్తిన్నో చేయి వెయ్యటంవాడి కొంప కూల్చటం వీడు మరో అంతస్థు పెంచటం అంతే అదర్‌వే! నా మాట వినుబాగుపడు"

"బాలూ!"

"జగన్నాథం ఈ లోకపు తీరే యింత! పరిగెడితే తరుముతుంది- నిలుచుంటే నివాళులిస్తుంది. బి బ్రేవ్! ఆ ముఖంలో కళ వెలగాలి. ఠీవి కనిపించాలి. చొరవ వుండాలి. అంతే డబ్బుదాసోహ మంటూ నీ చరణసన్నిధికి వస్తుంది"

మాటాళ్ళేదు జగన్నాథం

○ ○ ○

వూరంతా తిరిగేడు జగన్నాథం. ఎక్కడికి వెళ్ళినా ఏదేచుట్లు అన్నట్లయింది ఆతని పరి

Grams: WELCOME

Phone : 73703 & 61432
Resi : 73513 & 75130

**Aki Krishnaiah & Co.,** *(New Firm)*

*GENERAL MERCHANTS & COMMISSION AGENTS*

DEALERS IN FERTILISERS, INSECTICIDES & FOOD GRAINS

*Managing Partner :* **MAJETI ANJANEYULU**

KANDULAVARI STREET

VIJAYAWADA-520 001

సిత ఛ!ఛ! ఎవరి ముఖం చూసేనో అనుకున్నాడు ముందుగా అడిగిన వాడు మొండి చెయ్ చూపితే ఇహ ఆ రోజంతా అంతే! అనుకున్నాడు. తిరిగి తిరిగి సాయంకాలానికి యింటికి వచ్చేడతను.

నీరసంగా కుర్చీలో వాలిపోయిన భర్తని చూసి "లెండి! కాళ్ళు ముఖం కడుక్కోని రండి. టిఫిన్ తీసుకుందురుగానీ" అంది శైలజ.

కళ్ళు మూసుకున్నాడు.

ఆఫీసు నుంచి త్వరగా వచ్చేరే!"

"నేనీవేళ ఆఫీసుకి వెళ్ళలేదు శైలూ! పైకం కోసం వూరంతా తిరిగి వస్తున్నాను. ఎక్కడా పైస దొరకలేదు"

"అదేమిటి కామేశంగారి నౌకరుతో పాతిక పంపించారే!" ఆశ్చర్యంగా అంది శైలజ.

షాకయ్యేడు జగన్నాధం...

కానీ బయటపడకుండా "అతడు పంపేడా? ముందు లేదన్నాడు ప్రయత్నించి నౌకరుతో పంపుతానన్నాడు. పంపేడన్నమాట." అన్నాడు

"ఇకనేం! లేచి టిఫిన్ కానివ్వండి" అంది ఆమె.

"నాకీ పూట ఆకలిగా లేదు రాత్రికి భోజనం చేస్తానంతే"

"అలసి పోయినట్లున్నారు. వెళ్ళి టాయ్‌లెట్ కండి. తేలిగ్గా వుంటుంది" అందామె.

మరో పదినిముషాల తర్వాత భార్యయిచ్చిన వేడి వేడి కాఫీ తాగి పడక్కుర్చీలో వాలి కామేశం గురించి ఆలోచించసాగాడు జగన్నాధం—

o o o

"కంగ్రాట్స్!"

తన ప్రైవేట్ రూంకి పిలిచి అభినందిస్తున్న ఆఫీసర్ని చూసి అర్ధం కాకనిలుచుండిపోయి ఓ క్షణానికి తేరుకుని "థాంక్స్" అన్నాడు.

"కూర్చోండి"

"ఎప్పుడూ లేనిది ఏమిటీ గౌరవం" అనుకుంటూ కూర్చున్నాడు జగన్నాధం

"ఏదైనాబిజినెస్ ప్రారంభిస్తారా?

అర్థం కాలేదు జగన్నాధానికి

"ఈ వుద్యోగం చేస్తూనే ఆ పనన్నీచూసుకోవటం కష్టం. లీవ్ పెడతారా?"

"ఏమిటిది ?" అనుకున్నాడు జగన్నాధం

"బహూశా వారం పదిరోజులకి కాని చెక్ రాదనుకుంటాను.మీ లాటరీ టికెట్ పై సైన్ చేసి పంపారా?"

ఆఫీసరుగారి కృత్రిమ ఆదరణ వయవాచకానికీ క్లూ దొరికినట్లయింది జగన్నాధానికి "రే! బాలూ ప్రారంభించావన్న మాట నీ పాచిక" అనుకున్నాడతను"

"అవునండీ" అన్నాడు క్లుప్తంగా.

"నిజంగా మీరు అదృష్టవంతులు. మీది చాలా పూర్ ఫేమిలీటకదా! భగవంతుడి అనుగ్రహం రావాలండీ. అంతేనండీ. ఇలా కుప్పలుగా వచ్చేస్తుంది ధనం. లేదా కరి మింగిన వెలగపండు, అంతే!"

కుర్చీలో యిబ్బందిగా కదిలేడు జగన్నాధం.

"వెళతారా! ఆల్‌రైట్! అవసరమైతే కొన్నాళ్ళు సెలవుపెట్టి పనులన్నీ చూసుకోండి"

"ఏనాడైనా కాజువల్ లీవ్ అప్లై చేస్తే అబ్బగంటంతా పోతోన్నట్లు బాధపడేవాడు-ఈ రోజు తనే ఆఫర్ చేస్తున్నాడు-ధనమహిమ-ఆహా" అనుకుని 'థాంక్స్' చెప్పి సెలవు తీసుకుని సీట్లో వచ్చి కూర్చున్నాడు జగన్నాధం.

అయ్యగారి ఆంతరంగికుని వల్ల అంతా విన్న స్టాఫ్ అతన్ని అభినందనల్తో ముంచెత్తేశారు.

"టీ పార్టీ" అన్నారొకరు

"పిక్చర్ ప్రోగ్రాం" అన్నారింకొకరు

"అలాగయితే డిన్నరివ్వాలి" అన్నాడు సూపరింటెండెంట్,

"విందు-మందు" అన్నాడు యింకో ప్రోగ్రెసివ్.

"పొందుకూడా" అన్నాడు ఆంతరంగికుడు

శరపరంపరనించి తేరుకోలేక పోయాడు జగన్నాధం.

"ముందు టీపార్టీ—అవన్నీ తర్వాత—లక్షలొస్తున్నపుడు ఓ రెండు — మూడు - అదీ వందలే తగలేస్తే తప్పేం—పదండి అతనెప్పుడూ యిలాటి రోజుల్లో ఖాళీయే— నే ఫైనాన్స్ చేస్తాను పదండి" అన్నాడు యు. డి. సి. ఏనాడూ బదులడిగితే పైసా విదల్చని కరుణాళువు.

పొలో మంటూ కాంటిన్‌కి లాక్కుపోయారు—

"యాభై రూపాయలు" అయింది అన్నాడు బిల్లిస్తూ

"తర్వాత నీవే విచారిస్తావులే బ్రదర్" అనుకున్నాడు జగన్నాధం.

హడావిడిగా వచ్చేశాడు 'బాలూ'. "చూడు బ్రదర్! ఎంతో పటిష్టంగా వేసిన ప్లాన్ని

● రంగారావుకు నాటకరంగంపై అమితప్రీతి. తన నాటకం ఏది ప్రదర్శించినా తన స్నేహితు లందరికి కాంప్లిమెంటరీ ప్యాసులు పంపటం అతనికి ఆనవాయితీ అయిపోయింది.

ఓసారి అతని నాటకం 'తిరుక్షవరం' ప్రదర్శింపబడుతోంది. సాయంత్రం హాలుదగ్గర జనం కిట కిట లాడుతున్నారు. ఆ నాటకం వేయిస్తున్న ప్రొప్రయిటర్లు ఆనంద తరంగాలలో తేలియాడుతున్నారు-తమకు విపరీత లాభాలు వచ్చి పడతాయని.

గబగబా రంగారావు దగ్గరికొచ్చి "జనం బాగా వచ్చారు కదూ!" అన్నారు అతనితో.

"ఔను...వచ్చారు. కానీ అందరూ తెలిసినవారే... క్రొత్త మనుషులెవరూ కనిపించటం లేదు" అన్నాడు రంగారావు హాలులో జనాన్ని కలయజూస్తూ.

"అయితే వీళ్ళంతా మీ కాంప్లిమెంటరీ బాపతా!" నీరుగారి పోయారు నిర్వాహకులు.

—కొప్పరపు శివప్రసాద్

తలకిందు చెయ్యకు. నీ మౌనాన్ని షాక్‌గా అనుకుంటున్నారంతా! దాన్ని ఎలాగో గట్టెక్కావ్. లక్షలు సంపాదించిన వ్యక్తి యిలా వుండకూడదు. ఊ! ప్రారంభించు ఇక వేట! కనిపించిన ముఖాన్నల్లా అడిగెయ్. చాచిన చెయ్యినల్లా పట్టెయ్. చిరునవ్వు చిందిస్తే పదులూ, పలకరిస్తే వందలూ! పరిచయస్తునికి వేలు పెనాల్టీ వెయ్. నీదేం పోదు. నీకిచ్చాడంటే వాడికి కానిదే నీకిస్తాడు. అవసరాలకి ఆవురావురుమనే వాడెవడూ వందలూ వేలూ యివ్వలేడు యివ్వడు బలిసినవాడే బదుళ్ళిస్తాడు. అక్కర్లేనివాడే అప్పులిస్తాడు. ఇదో ఋణానుబంధం. పూర్వజన్మలో నీకు బాకీ వుండే తీర్చుకుంటున్నాడో — వచ్చే జన్మలో నీవు బాకీ పడేందుకే అవకాశం కల్పిస్తున్నాడో ఆ పరమాత్ముడికే తెలుసు. మానవ మాత్రులం మనం నిమిత్తమాత్రులం చంపేవాడూ — చంపించేవాడూ - చంపబడే వాడూ అన్నీ నేనే అని చెప్పాడాయన సవ్యసాచికి. ఇచ్చేవాడూ ఇప్పించేవాడూ పుచ్చుకునేవాడూ అన్నీ ఆయనే — లే! సవ్యసాచిలా రెండుచేతులూ చాచు. వీళ్ళు బంధువులు—నావాళ్ళు - స్నేహితులు — శత్రువులు అనే భేద భావమే వద్దు — అంతా యిచ్చేవాళ్ళే - పుచ్చుకునేవాడు చెయ్ చాస్తేచాలు యిచ్చేస్తారు - ఎందుకో తెలుసా? ఆ పుచ్చుకునేవాడు అయిన లక్షాధికారి. రాబోయే డబ్బులో తమ వాటాగా ఏ రకంగా పుచ్చుకోవాలో అని ఆశించే నీకిస్తారు ఆశ సర్వానర్ధములకు మూలం అని తర్వాత తెలుసుకుంటారు. నీగురించి విచారించి విచారిస్తారు. ఆనాటికంతా సెటిలవుతుంది. ఆఫీసరు తప్పకుండా నీ ట్రాన్స్‌ఫర్‌కి ప్రయత్నిస్తాడు- మరి లక్షాధికారిపై పెత్తనం చెలాయించటం సాధ్యమా? ఆ తర్వాత ఈ నరకానికి ఆవలి మెట్లు ఎక్కకు. హాయిని వెతుక్కో——"

"స్టాపిట్" అన్నాడు జగన్నాధం

ఏం?"

"ఈ ఆత్మవంచన—ఈ అప్పులవేట—నాకిష్టంలేదు. వుంటే తింటాం. లేదంటే గంజి తాగుతాం. తప్పితే యిలా ఆత్మద్రోహం——"

"ఆగాగు ఆత్మ అనేవాడికి లభ్యమయ్యేది గంజనీళ్ళు మాత్రమే. ఆత్మని ఐశ్వర్యానికి - అధికారానికి తాకట్టు పెడితేనే హాయివచ్చేది, అయినా చెప్పేది చెప్పాను, తర్వాత నీ అదృష్టం వస్తా—వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోకు." అని వెళ్ళిపోయాడు బాలూ

నిర్ఘాంతపోయి నిల్చున్నాడు జగన్నాధం.

వారంరోజులు గడిచాయ్.

ఈ వారంరోజులూ అభినందించేవాళ్ళు చేసే హడావిడికి తట్టుకోలేకపోతున్నాడు జగన్నాధం. అతని ప్రయత్నం లేకుండానే దాదావు రెండు మూడు వేలు ఖర్చయ్యాయి. ఇంట్లోవాళ్ళకి బంధువులకీ నచ్చచెప్పలేకున్నాడు—

ఆరోజు ఆఫీసుకి దాదాపు తన విషయం అంతా డిక్లేర్ చెయ్యాలనే వుద్దేశ్యంతో వచ్చాడు అతను.

రాగానే టెలిగ్రాం యిచ్చాడు ప్యూన్

"రిసీవ్ ది ప్రైజ్ అమవుంట్ యిన్ పర్సన్"

నివ్వెరపోయిన జగన్నాధాన్ని తిరిగి అభినందనల్లో ముంచేస్తూ సెలవు శాంక్షన్ చేసి పంపేడు అఫీసరు.

○ ○ ○ ○

విధిలేక వారం రోజులూ తన మిత్రుడు స్టేట్‌బ్యాంక్ మేనేజర్ యిన్. యస్. రాం

రిపబ్లిక్‌డే దినోత్సవ శుభాకాంక్షలు

Phones : Office : 76924
Mill : 74195

అలంకార్ స్టీల్ ప్రొడక్ట్సు

ఏలూరురోడ్ : విజయవాడ-2



మావద్ధ

అన్నిరకముల స్టీలుబీరువాలు
మంచములు, సోఫాలు, ఒరియంట్ ఫ్యానులు
సులభవాయిదాలమీద ఇవ్వబడును.

బ్రాంచి: ట్రంకురోడ్, ఒంగోలు

ప్రకాశంజిల్లా మార్కాపురంనందు త్వరలో
నూతన బ్రాంచిని ప్రారంభించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

వద్ద గడిపి వూరికి తిరిగి వచ్చాడు జగన్నాధం.

"డబ్బంతా కేష్ రూపంలో తెచ్చారా ?" అంది భయం భయంగా శైలజ.

"లేదు బ్యాంక్‌లో వేశాను" బొంకాడతను

స్నానంచేసి వచ్చి కుర్చీలో కూర్చుంటూ వుండగనే కామేశం వచ్చాడు "హల్లో" అంటూ—

కుర్చీ చూపి కాఫీ తెప్పించాడు.

"బ్రదర్ ! ఐయామ్ హ్యాపీ. ఆరోజు నీవు యాదృచ్ఛికంగా అన్నది జరిగింది. ఇన్నాళ్లూ ముఖం చెల్లక రాలేదు. ఈరోజు అర్జంటుగా మద్రాస్ వెళుతున్నాను ఓ రెండువేలు సర్దు"

జగన్నాధం ముఖం పాలిపోయింది.

"కామేశం" అన్నాడు భారంగా.

అతని ముఖాన్ని చూసి "సారీ ! అదక్కర్లేదు కనీసం నా డబ్బయిన యివ్వు. అర్జెంటు దల ఎనభయ్యయిదు"

"లేదు" అన్నాడు వస్తున్న కన్నీటిని ఆపుకుంటూ లేచాడు కామేశం.

"సరే ! నీ బుద్ధి మారిందనుకున్నాను. నీవు వెనుకటి జగన్నాధానివే, పైగా డిప్లొమేట్‌వి. థాంక్స్ ఫర్ ది హెల్ప్" అని విసవిసా వెళ్లిపోయాడు ఏమన్లేక పొయ్యాడు జగన్నాధం

ఇక ఆరోజు నుంచి అప్పులవాళ్ళంతా త్రికాల సంధ్యావందనం లాగా అతని చుట్టూ తిరగసాగారు. శ్లేష్మంలోపడ్డ ఈగల్లే అయ్యాడతను. యింట్లో భార్యా బిడ్డలకి కూడా సమాధానం చెప్పలేకపోతున్నాడు.

అంతలో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ వచ్చాయతనికి.

ఒక్కుమ్మడిగా అంతా యింటిమీద పడ్డారు డబ్బు ! డబ్బంటూ !

బాంబు పేల్చాడు జగన్నాధం విధిలేక

"ఇదంతా నే చేసిందికాదు. అదిగో ఆ బాలూ నాటకం యిది. అప్రయత్నంగా నా నోరు మూత పడింది. అతను అందర్నీ అప్పులడగమన్నాడు. నే అడుగలేదు. ఇవన్నీ పాత అప్పులే ! పోతే పార్టీలంటూ మీరే ఖర్చు చేసారంతా ! నోరెత్తితే ఒక్కమాట అన్లేదు. ఆ పెల్టిగ్రాం కూడా అతని సృష్టే. ఇక పోతే నే చేసిన అప్పులన్నీ లోన్ తీసుకుని తీర్చేస్తాను. మీ జల్సాలకి నా బాధ్యత లేదు.

"ఏమన్నావ్ నే చెప్పనా ? చూడండయ్యా బాబూ ! ఏదో స్నేహితుడని అడపాదడపా చెయ్ తడిపినందుకు చివరికి నా మీదే రుద్దేస్తున్నాడు. ఇదంతా నాటకం, చివరికి ఎవరిమీదో తోసెయ్యాలని చూస్తున్నాడు. పోనీకండి" అన్నాడు బాలూ.




"బాలూ !"

"ఏం వున్నమాట చెప్పానని ఆశ్చర్యంగా వుందా ?"

అతని నొసలు. భ్రుకుటి ముడిపడ్డాయ్, ఆగ్రహంగా దూకబొయ్యాడు.

"అప్పిచ్చినవాడిని కొట్టటానికి సిద్దమవుతావా? అవున్లే వెనుకా ముందూ చూడకుండా యిచ్చినందుకు మాకి శిక్ష తగిందే" అని అంతా అతన్ని అడ్డుకున్నారు.

చివరికి విధిలేక అతనితో ప్రామిసరీ నోట్లు వ్రాయించుకుని వెళ్ళారు.

○ ○ ○ ○

కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న భార్యని చూసి "నన్ను క్షమించు శైలూ ! చివరికి నీకూ నిజం చెప్పలేక పోయాను. అతనాశించిన పని చెయ్యలేక పోయినా ఆట బొమ్మల్లే ఆడాను. ఏదో ఓ భ్రమలో సాగిపోయిందిన్ని రోజులూ అన్నాడు జగన్నాధం.

"అది కాదండీ ! డబ్బుపై నాకు అంత ఆశలేదు. కానీ ఈ మనుషుల ప్రవృత్తే నాకు కొత్తగా వింతగా వుంది. మనకు డబ్బొచ్చిందనగానే చుట్టూ మూగారు. ఈ రోజు విషయం తెలిసి ఛీ కొట్టి వెళ్ళారు. కలిమికీ లేమికీ బాధలేదు, కానీ అవమానాన్ని దిగమింగటమే నాకు చాలా బాధగా వుంది" అంది.

భార్యభర్తలు పరస్పరం ఆలంబనగా అవమానాన్ని దిగమింగి ట్రాన్స్‌ఫర్‌కి తయారు కాసాగారు.

ఇంతలో ఆ వూళ్ళో లాటరీ టికెట్లు అమ్మే ఏజంటు వచ్చి పిలిచాడు.

'అయ్యో ! చీకటి పడింది. దీపమైనా వెలిగించలేదు ! బ్రతుకే అంధకారమయమైంది. అనుకుంటూ లైటు వెలిగించింది శైలజ' జ్యోతికి సమస్కరించి బయటికి వచ్చి వసారాలో లైట్ వెలిగించింది. భార్య వెంటే వచ్చాడు జగన్నాధం.

"ఇక లాటరీ టికెట్లు కొనవేం బాబూ" అంది శైలజ.

"ఏమిటన్నట్టు" చూశాడు జగన్నాధం

"మనకి లాటరీ వచ్చినట్లు వూరంతా గుప్పుమంటే ఇంకా కొన్ని కొనమని నాచేత కొనిపించాడు, ఇపుడు మళ్ళీ—"

"చాలు బాబూ ! అయిందానికే సిగ్గుపడి చచ్చిపోతున్నాం మళ్ళీ ఎక్కడ—?"

"అది కాదమ్మా" నామాట పూర్తిగా వినండి. మీరు కొన్న భాగ్యలక్ష్మి టికెట్‌కి ఫస్ట్ ప్రైయిజ్ వచ్చింది. ఇప్పుడే ప్రాంతీయ వార్తలు వినివస్తున్నాను" అన్నాడతను.

నమ్మలేదు ఇద్దరూ

"మళ్ళీ నాటకం ఆశ్లేం బాబూ ! మమ్మల్ని యిలా బ్రతకనీ" అంది శైలజ.

"మీరలా అంటే నేను ఏమీ చెప్పలేను. నేను వర్తకుడిని, మీ టికెట్లు అమ్మటంవల్ల నాకూ లాభమే, పైగా మీ నంబర్లకి ముందూ వెనుక నంబర్లు మా అమ్మాయిల పేర తీసుకున్నాను, అదీ కలిసొచ్చింది ఈ రోజు కాకున్నా మీకు రేపైనా తెలుస్తుంది, వస్తా" అంటూ వెళ్ళిపోయాడు అతను

అనుకోకుండా ఆడిన నాటకంలో తమ పాత్రలకి న్యాయం చేకూరటంతో ఆనందంగా శైలజని కౌగలించుకొని ముద్దు పెట్టుకున్నాడు జగన్నాధం.

"పిల్లలు చూస్తున్నారు" అంది సిగ్గుతో శైలజ